వ్యోమగాములు


ఇస్రో త్వరలో చేపట్టనున్న గగన్‌యాన్ ద్వారా అంతరిక్షంలోకి వెళ్లే వ్యోమగాములను ప్రధాని మోదీ ఫిబ్రవరి 27న పరిచయం చేశారు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధికారులు కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ శుభాంశు శుక్లా వ్యోమగాములు. వీరు తుంబాలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌లో శిక్షణ పొందుతున్నారు. గగన్‌యాన్‌లోని కీలకమైన పరికరాలన్నీ దేశీయంగానే తయారు చేస్తున్నారు.

nipuna
Every Wednesday Free Supplement

05.
20 మార్చి 2024
పేజీలు 8

# ఇంటిగ్రేటెడ్ కోర్సుతో ఇంటర్.. ఎదిగే భవిష్యత్తుకు ఎంట్రన్స్

**విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో ఆర్ట్స్ అండ్ హ్యూమానిటీస్, కామర్స్, సైన్స్ విభాగాల్లో సబ్జెక్టులను ఎంచుకుంటారు. దేశంలో సుమారు 14 శాతం మంది విద్యార్థులు కామర్స్‌ను హయ్యర్ సెకండరీ తరగతుల్లో ఎంచుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగా సైన్స్ స్ట్రీమ్ పై మక్కువ చూపుతున్నారు. కర్ణాటక విద్యార్థులు ఎక్కువగా కామర్స్‌పై ఆసక్తి చూపుతున్నారు. అండర్ గ్రాడ్యుయేట్‌లో ఏ కోర్సులో చేరాలనుకుంటున్నారో, దాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకోవాలి. ఎందుకంటే అండర్ గ్రాడ్యుయేట్ లెవల్‌లో చేరే కోర్సుల్లో మొదట ఆర్ట్స్, సైన్స్, కామర్స్, ఆ తర్వాత ఇంజినీరింగ్ ఉంది. ఇది వారు చదవాలనుకునే కోర్సులను బట్టి లేదా వారికున్న అవకాశాలు, వసతులను బట్టి ఉంటుంది.**



## ఇంటర్‌లో ఏ సబ్జెక్టు తీసుకోవాలి

- మన ఇంట్రెస్ట్ బిజినెస్ మేనేజ్‌మెంట్ అయితే, దానికి తగ్గ సామర్థ్యం ఉందనుకుంటే కామర్స్ కోర్సులో చేరి, ఆ తర్వాత బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, బిజినెస్ మేనేజ్‌మెంట్ స్టడీస్ వంటి కోర్సుల్లో చేరవచ్చు. చాలావరకు బిజినెస్ కోర్సుల్లో ఏ స్ట్రీమ్ వారైనా చేరవచ్చు. కానీ బిజినెస్ ఎడ్యుకేషన్‌లో అకౌంట్స్, కామర్స్, మ్యాథమెటిక్స్ వంటి వాటిపై పట్టు ఉంటే మంచిది. కొన్ని అడ్మిషన్లలో మ్యాథమెటిక్స్ అవసరం ఉంటుంది. కాబట్టి ముందు నుంచే వాటిపై అవగాహన పెంచుకోవచ్చు.

## ఏ స్కిల్స్ అవసరం

- ప్రతి రంగంలో బిజినెస్ మేనేజర్ల అవసరం ఉంది. ఎన్నో ఇండస్ట్రీస్‌లో అనేక అవకాశాలున్నాయి. ప్రతి ప్రొఫెషన్‌లో బిజినెస్ స్కిల్స్ అవసరం. ఎకనామిక్స్, డేటా అనాలిసిస్ పట్ల అవగాహన ఉంటే ముఖ్యమైన బిజినెస్ నిర్ణయాలు తీసుకోవచ్చు. అలాగే ఫైనాన్షియల్ అకౌంటింగ్ కూడా అవసరమే. ఇవి సబ్జెక్టుల్లో నేర్చుకోవచ్చు. నాయకత్వ, కమ్యూనికేషన్, ఇతరులతో సంప్రదింపులు చేయగల నైపుణ్యాలు, నెట్‌వర్కింగ్ అవసరం. పెరిగిన ఐఐఎంల సంఖ్య బిజినెస్ మేనేజ్‌మెంట్ రంగం పట్ల పెరుగుతున్న ఆసక్తిని తెలియజేస్తుంది.

## మేనేజ్‌మెంట్ కోర్సులు

- సాధారణంగా గ్రాడ్యుయేషన్ తర్వాత ఎంబీఏ చేసేవారు. అండర్ గ్రాడ్యుయేట్ లెవల్‌లో బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, బ్యాచిలర్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ వంటి కోర్సులు ఉన్నాయి. అలాగే గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ చేయవచ్చు. ఇంటర్ పూర్తయిన తర్వాత ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం ఇన్ మేనేజ్‌మెంట్ 5 సంవత్సరాల కోర్సులు ఉన్నాయి. బీబీఏ ప్రోగ్రాం మూడు సంవత్సరాల కోర్స్. కానీ కొత్త ఎడ్యుకేషన్ పాలసీ వచ్చిన తర్వాత బీబీఏ (ఆనర్స్) అని నాలుగు సంవత్సరాల కోర్సును కొన్ని కళాశాలలు నిర్వహిస్తున్నాయి.

## ఉపాధి అవకాశాలు

- ఇండస్ట్రియల్ రెవల్యూషన్ మొదలైనప్పటి నుంచి మేనేజర్ల అవసరం పెరిగింది. ఒక కంపెనీ ముందుకెళ్లాలంటే ప్రతి డిపార్ట్‌మెంట్‌లో సరైన స్కిల్స్ ఉన్న మేనేజర్ల అవసరం ఎంతో ఉంది. మేనేజ్‌మెంట్ కోర్స్ చేసిన వారికి ఎన్నో అవకాశాలున్నాయి. వారి స్కిల్స్, నాలెడ్జ్, ఎబిలిటీని బట్టి తగిన రంగంలో ఉద్యోగంలో చేరవచ్చు.

## హ్యూమన్ రిసోర్సెస్/ మానవ వనరులు

- ప్రతి సంస్థకు పనిచేసే ఉద్యోగులు కావాలి. సంస్థకు సరైన వ్యక్తులను ఎంచుకోవడంలో హెచ్ఆర్ పాత్ర చాలా ముఖ్యమైనది. పీపుల్ స్కిల్స్ ఉన్నవారు ఈ పదవిలో రాణించగలరు. రిక్రూట్‌మెంట్, హైరింగ్, ప్లానింగ్, కాన్‌ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్, ప్రాబ్లమ్ సాల్వింగ్, అడ్వైజింగ్‌లో స్కిల్స్ ఉండాలి.

## మార్కెటింగ్ లేదా సేల్స్

- కంపెనీ విలువలను, ప్రొడక్టులను సరిగ్గా రిప్రజెంట్ చేస్తూ, క్లయింట్లను దృష్టిలో పెట్టుకోవడం వీరి బాధ్యత. మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ అవసరం. మార్కెట్ విశ్లేషణ, పరిశోధన లేదా మార్కెటింగ్ ప్రణాళిక వేయడం, మార్కెట్లో అస్థిరతను, క్లయింట్ లేదా కొనుగోలుదారుల అవసరాన్ని అర్థం చేసుకోగలగడం ఈ ఉద్యోగానికి అవసరం. తమ ప్రొఫెషన్‌కి సంబంధించిన టెక్నికల్ స్కిల్స్ టూల్స్‌ని ఉపయోగించగలగాలి.

## అడ్వర్టైజింగ్ అండ్ పీఆర్

- ప్రతి వ్యాపారానికి ప్రకటనలు, పీఆర్ నిర్వహణ అవసరం ఉంటుంది. మార్కెటింగ్ టీమ్స్‌తో కలిసి పని చేయాలి, వారికి అనుగుణంగా అడ్వర్టైజింగ్ క్యాంపెయిన్ రచించాలి. వారి ఆలోచనలను సరిగ్గా చెప్పగలగాలి. ప్లానింగ్, ఆర్గనైజింగ్, కో ఆర్డినేషన్ అవసరం. కస్టమర్ రిలేషన్ మేనేజర్లు, పబ్లిక్ రిలేషన్స్ సిబ్బంది, పీఆర్ రచయితలు, కాపీ రైటర్లుగా ఉద్యోగాలు పొందవచ్చు.

## ఆర్థిక విశ్లేషకుడు

- ఒక సంస్థకు కొత్త అవకాశాలను గుర్తించడానికి, వ్యాపార నిర్ణయాలు తీసుకోవడానికి క్లిష్టమైన విశ్లేషణ నైపుణ్యాలను ఉపయోగించి యాజమాన్యానికి సలహాలు ఇస్తారు. ఫైనాన్షియల్ అనలిస్ట్ కావడానికి, సాధారణ బీబీఏ డిగ్రీ లేదా ఫైనాన్స్ స్పెషలైజేషన్‌తో ఉన్న బీబీఏ డిగ్రీని ఎంచుకోవచ్చు. గణితం లేదా ఫైనాన్స్ సంబంధిత డిగ్రీ, ఎంబీఏ కూడా సహాయపడుతుంది.

## ఆపరేషన్స్/ లాజిస్టిక్స్ నిర్వహణ

- మంచి ఫలితాల కోసం వ్యాపార కార్యకలాపాలను సమన్వయం చేయడం వీరి పని. ఆపరేషన్స్ మేనేజర్, బిజినెస్ కన్సల్టెంట్, బిజినెస్ అనలిస్ట్ వంటి అవకాశాలున్నాయి.

## ఇతర రంగాలు

- బ్యాంకింగ్ అండ్ ఇన్సూరెన్స్, ఎయిర్ ట్రావెల్ మేనేజ్‌మెంట్, కంప్యూటర్ అప్లికేషన్స్, ఫైనాన్స్, ఫారిన్ ట్రేడ్ మార్కెటింగ్, అకౌంటింగ్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్, రిటైల్ మేనేజ్‌మెంట్, హెల్త్‌కేర్ వంటి విభిన్న రంగాల్లో ఉద్యోగావకాశాలున్నాయి.

## ఇతర అవకాశాలు

- సొంత వ్యాపారం లేదా కుటుంబ వ్యాపారం నిర్వహించవచ్చు. విద్యారంగంలో బాధ్యతలు నిర్వహించవచ్చు. హయ్యర్ ఎడ్యుకేషన్ చేయవచ్చు. సివిల్ సర్వీసెస్ వైపు ప్రయత్నించవచ్చు.

## ఎంట్రన్స్ పరీక్షకు ఎలా చదవాలి?

- వెర్బల్ ఎబిలిటీ విభాగంలో వొకాబులరీ, గ్రామర్, ప్యాసేజ్ బేస్డ్ జంబుల్డ్ సెంటెన్స్, పేరా కంప్లీషన్ వంటి ప్రశ్నలు ఉంటాయి.
- పదాల అర్థాలను నేర్చుకోవడంతో పాటు వాటిని ఉపయోగించడం నేర్చుకోవాలి. గ్రామర్ రూల్స్‌పై పట్టు ఉండాలి. మాట్లాడే మాటల్లో, రాసే రాతల్లో ఉపయోగించే పదాలపై, గ్రామర్‌పై దృష్టి పెట్టాలి. పుస్తక పఠనం అలవర్చుకోవడం వల్ల పేరాగ్రాఫ్ బేస్డ్ ప్రశ్నలు బాగా చేయగలరు. అంతేకాదు చదివిన మంచి పుస్తకం గురించి చెప్పమని ఇంటర్వ్యూలో అడగవచ్చు.
- క్వాంటిటేటివ్ సెక్షన్‌లో బాగా సాధన చేయాలి. ప్రశ్నలను చదవడం, సాల్వ్ చేయడం అలవర్చుకోవాలి. స్పీడ్‌గా, కరెక్ట్‌గా లెక్కలు చేయగలగాలి. కాన్సెప్ట్, క్లారిటీ అవసరం.
- లాజికల్ రీజనింగ్ సెక్షన్‌లో రాణించాలంటే క్రిటికల్ థింకింగ్‌ని అలవర్చుకోవాలి. అనలిటికల్ రీజనింగ్ ప్రశ్నలు, పజిల్స్ చేయాలి.
- రైటింగ్ స్కిల్స్ మెరుగుపరుచుకోవాలి. కరెంట్ అఫైర్స్ పట్ల అవగాహన ఉంటే కొన్ని పరీక్షలకు ఉపయోగపడుతుంది. అలాగే ఇంటర్వ్యూలో ఏదైనా విషయంపై అభిప్రాయం అడిగితే జవాబు చెప్పవచ్చు.
- ఈ పరీక్షల ఎలిజిబిలిటీ క్రైటీరియాలో ఇంటర్ పూర్తిచేయడం, ఉత్తీర్ణత శాతం గురించిన విషయాలున్నాయి. దేశంలోని కొన్ని కళాశాలలకు మాత్రమే మ్యాథమెటిక్స్/ స్టాటిస్టిక్స్/ కామర్స్ అవసరం ఉండవచ్చు. ఎప్పుడైనా సరే ఎలిజిబిలిటీ చూసుకొనే పరీక్షకు అప్లై చేయడం మంచిది. కానీ ఇక్కడ గమనించాల్సింది ఏంటంటే బీబీఏ చదివేటప్పుడు మ్యాథమెటిక్స్, కామర్స్ నాలెడ్జ్ అవసరం. కాబట్టి ఇంటర్‌లో ఆయా సబ్జెక్ట్స్ తీసుకుంటే ఎక్కువ ఉపయోగపడే అవకాశం ఉంది.



## టాప్ కాలేజీలు

### ఐఐఎం ఇండోర్

- మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ అంటే ఐఐఎం లే గుర్తుకు వస్తాయి. ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం ఇన్ మేనేజ్‌మెంట్ ఐదు సంవత్సరాల కోర్సును మొదలుపెట్టిన మొదటి ఐఐఎం ఇది. వెర్బల్ ఎబిలిటీ, క్వాంటిటేటివ్ ఎబిలిటీని రాత పరీక్ష ద్వారా టెస్ట్ చేస్తారు. ఆ తర్వాత ఇంటర్వ్యూ.
- ఐపీఎం ప్రోగ్రాం, పీజీపీ ప్రోగ్రాం ప్లేస్‌మెంట్ రిపోర్ట్ ప్రకారం 2021–23 బ్యాచ్ హయ్యెస్ట్ ప్యాకేజీ రూ.1.4 కోట్లు. యావరేజ్ ప్యాకేజీ రూ.30 లక్షలు. కన్సల్టింగ్, ఫైనాన్స్, ఏహెచ్ఆర్ అండ్ జనరల్ మేనేజ్‌మెంట్, ఐటీ అనలిటిక్స్, సేల్స్ మార్కెటింగ్ రంగాల్లో విద్యార్థుల జాబ్ సెలక్షన్స్ జరిగాయి.

### ఐఐఎం రాంచీ

- ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం ఇన్ మేనేజ్‌మెంట్ కోర్స్ సెలక్షన్స్ కోసం, ఇండోర్ నిర్వహించే ఐపీఎం పరీక్ష స్కోర్‌ను పరిగణనలోకి తీసుకుంటారు. ఆ తర్వాత ఇంటర్వ్యూ ఉంటుంది.
- మూడు సంవత్సరాలు చదివిన తర్వాత బ్యాచిలర్ ఇన్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిగ్రీ ఇస్తారు.
- మూడు సంవత్సరాల తర్వాత ఎగ్జిట్ ఆప్షన్ ఉంది.
- ఐఐఎం రాంచీ ఐపీఎం ప్రోగ్రాంను 2022లో ప్రారంభించింది. కాకపోతే ఎంబీఏ ప్లేస్‌మెంట్ రిపోర్ట్ ప్రకారం 2021–23 బ్యాచ్ హయ్యెస్ట్ ప్యాకేజీ (ఇంటర్నేషనల్) రూ.67 లక్షలు, డొమెస్టిక్ రూ.37 లక్షలు. యావరేజ్ ప్యాకేజీ రూ.17 లక్షలు.

### ఐఐఎం రోహతక్

- ఐఐఎం రోహతక్ 2019లో ఐపీఎం ప్రోగ్రాంను ప్రారంభించింది. ఐదు సంవత్సరాల ఈ ప్రోగ్రాం బీబీఏ + ఎంబీఏ ప్రోగ్రాం. మూడు సంవత్సరాల తర్వాత ఎగ్జిట్ ఆప్షన్ ఉంది.
- ప్లేస్‌మెంట్ రిపోర్ట్ ప్రకారం 2021–23 బ్యాచ్ హయ్యెస్ట్ ప్యాకేజీ రూ.36 లక్షలు (డొమెస్టిక్). యావరేజ్ ప్యాకేజీ రూ.18 లక్షలు.
- అడ్మిషన్ కోసం రోహతక్ నిర్వహించే IPMAT పరీక్ష రాయాలి. అందులో క్వాలిఫై అయిన తర్వాత ఇంటర్వ్యూకి పిలుస్తారు. అకడమిక్స్, ఆప్టిట్యూడ్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా ఫైనల్ సెలక్షన్ ఉంటుంది. పరీక్షలో క్వాంటిటేటివ్ ఎబిలిటీ, వెర్బల్ ఎబిలిటీ, లాజికల్ రీజనింగ్‌ని పరీక్షిస్తారు.

మిగతా 6వ పేజీలో..

Sirisha Reddy
Director - Academics
Gyanville Academy
+91 76759 62248
www.gyanville.in
IITJEE | CLAT | IIM IPM

